## చిన్నకథ

# అద్దం వేసిన మందు

తెల్లగా తెల్లవారినా సునీత ఇంకా పక్కమీదనే ముడిచి పెట్టుకొని సన్నగా మూలుగుతోంది.

"ఏమయింది డార్లింగ్?" అని అప్పుడే బాత్రూము నుంచి తిరిగి వచ్చిన శ్రీధర్ అడిగాడు.

"నిద్దట్లో మెడ బెణికినట్టుందండీ!"

"ఈ పూట ఆఫీసు మానేసి రెస్టు తీసుకో"

"లేదండీ! ఇవేళ అర్జంటు మీటింగు ఒకటుంది. వెళ్లక తప్పదు"

"అయితే, మొహం కడుక్కొనిరా! వేడి వేడి కాఫీతో మాత్ర వేసుకుందువుగాని"

గంట తర్వాత పడగ్గదిలోకి వచ్చి "ఇప్పుడెలా వుంది?" అని అడిగాడతను.

పాపం, భర్త ఆ పూట ఎంతో అవస్థపడి వంట కూడా పూర్తి చేశాడు. అతని అనురాగానికి ఆమె మనస్సు ఆర్ద్రమయింది. తన నెప్పిని తక్కువ చేసి చెప్పుకుందామన్నా ఆమెకు సాధ్యంకాలేదు.

జడవేసిన చేతులివి" అని నవ్వి ఆమె వెనక్కి వెళ్ళి జుట్టు పాయలుగా విడదీసి జడవేశాడు.

అల్మారా తెరచి ఇస్త్రీ చీర తీసుకుంది. కట్టుకున్న చీరని విప్పుకుని అతని భుజంమీద తల వాల్చుకుంటూ "ప్రాణం జిల్లార్చుకు పోతోందండీ" అంది కన్నీళ్ల పర్యంతమై.

"అలా నిలబడు.." అని ఇస్త్రీ చీర విప్పి కుచ్చెళ్లు పోసి అతను తనకు చీర కడుతూంటే ఆమె బొమ్మలా నిలబడిపోయింది.

"ఇదేమిటి? మీకు చీర కట్టడం కూడా వచ్చా?" అంది ఆశ్చర్యపోతూ.

అతను ముసిముసిగా నవ్వాడు. "పూర్వాశ్రమంలో బట్టల షాపులో నిలువెత్తు బొమ్మలకి చీరలు కట్టిన వేళ్లివి!"

"ఇంకా నాకు తెలియని విద్యలు మీకేమి తెలుసో?"

"తర్వాత తీరిగ్గా ఆశ్చర్యపోదుగాని, ముందు

"లేదండీ. తగ్గలేదు"

"ఇక మనం డాక్టర్ దగ్గరకు వెళ్లక తప్పదు"

అతను తయారయి వచ్చినా ఆమె ఇంకా అలాగే ఉండేసరికి "అదేమిటి? జడవేసుకుని చీర మార్చుకోవూ?" అని లాలనగా అడిగాడు.

"లేదండీ. చేతులు కదిపితే చాలు మెడపోటు పెట్టేస్తోంది"

"నేను జడ వేస్తారా!"

"హవ్వ! మీరు జడవేయడమేమిటి?"

"మన రహస్యం ఎవర్కీ తెలియదులే! ఒకప్పుడు మా అమ్మకి జబ్బు చేస్తే మాచెల్లెలుకి



డాక్టరు దగ్గరకి పద"

అదృష్టం కొద్దీ పేషెంట్ల రద్దీ లేదు. "ఏమిటి. ఆఫీసు రోజున దంపతులిద్దరూ ఇంత ప్రొద్దున్నే వచ్చారు? ఏమైనా విశేషమా?" డాక్టర్ పరశురాం పరిహాసం. "స్టిఫ్ నెక్‌తో నేనుంటే మీరు జోక్ చేస్తారేమిటి డాక్టర్" అని బుంగమూతి పెట్టింది సునీత.

"మిస్టర్ శ్రీధర్! నీ దగ్గర కెమెరా లేదా?" అని డాక్టర్ అడిగాడు.

తన మెడ నెప్పికీ, కెమెరాకీ సంబంధ మేమిటని తెల్లబోతూ చూసింది ఆమె.

"ఉంది డాక్టర్! మీకెప్పుడు కావాలి?" అన్నాడు శ్రీధర్.

"నాక్కాదయ్యా బాబూ! మీ ఆవిడకి ఫోటో తీస్తావని! మరీ నీ ముఖం మీదనే పొగిడితే బావుండదు కానీ.. అమ్మాయి ఇంత చక్కగా ఉంటుందని నాకింత వరకూ తెలీదు సుమా!"

డాక్టరు ఎంత పెద్దవాడైనా ఇలా పొగడ్డం కొంచెం ఎబ్బెట్టే అనిపించింది ఆమెకి. కందిన బుగ్గలతో భర్త వైపు చూసింది.

"అదంతా మీ అభిమానం డాక్టర్!" అని గుంభనంగా నవ్వాడు శ్రీధర్.

"నేనేదో మాట వరసకనటం లేదోయ్! ఆ వాలుజడ, ఆ చీర కట్టు ఎక్సలెంట్! నువ్వెంత అందంగా వున్నావో నువ్వే పక్క గదిలోని అద్దంలో చూసుకొనిరా!" అన్నాడు పరశురాం.

"ఫర్వాలేదండీ!" అంది ఆమె బిడియంగా.

"నేనూరికే పొగుడుతున్నానో లేక నిజంగా నీ ముస్తాబు బావుందో చూసుకొనిరా!"

భర్త సైగ నందుకొని ఆ గదిలోకి వెళ్లింది సునీత. అప్రయత్నంగానే తన ప్రతిబింబాన్ని నిలువుటద్దంలో చూసుకుంది. డాక్టరు మాటల్లో ఎక్కడా అతిశయోక్తి లేదు. భర్త ఎదురుగా పరాయి వాడు పొగిడాడన్న మాట కూడా మరచిపోయింది. తన సిగ్గుని పక్కన పెట్టి తన సోయగాన్ని చూసుకోసాగింది. వాలుజడని ముందుకు వేసుకొని చూసుకుంది. తల నటూనిటూ తిప్పి తన అందచందాలు పరికించి చూసుకుంది. కెంపులయిన బుగ్గలు తనకే ముద్దొచ్చేలా ఉన్నాయి. భర్త బయటనుంచి పిలిచేదాకా ముగ్ధురాలై అలాగే అద్దానికెదురుగా నిలబడిపోయింది!

"నేను చెప్పింది నిజమేనా?" అన్నాడు డాక్టరు నవ్వుతూ.

సిగ్గు దొంతరల బరువుతో డాక్టర్ వైపు కళ్లెత్తి చూడలేకి పోయింది.

"సరే.. ఇక వచ్చినపని చెప్పు. ఎక్కడ నీకు నెప్పి?"

"ఇక్కడ!" అని మెడమీద చేయి పెట్టి చూపించబోయింది. ఇంకెక్కడ నెప్పి?! ఏమయిందో ఇట్టే మాయమైంది. "..చిత్రంగా ఉందే!"

"నెప్పి ఎగిరి పోయింది కదూ!" అని గలగలా నవ్వాడు డాక్టరు.

చిట్కా వైద్యంతో డాక్టర్ పరుశురాం రోగాలు నయం చేస్తాడని ప్రతీతి. ఇప్పుడేం చిట్కా వేసినట్టు? శ్రీధర్ కూడా ఆశ్చర్యపోయాడు.

"వింతగా వుంది డాక్టర్! ఇక్కడికి వచ్చేదాకా నెప్పితో విలవిల లాడిపోయింది. మీరు చేయి వేయకుండానే, ఏ మందూ వాడకుండానే నెప్పి ఎలా పోయింది?"

"ఆడవాళ్లకి కాస్త పొగడ్త కావాలి. తక్కిన పని అద్దం చూసుకుంటుంది" అని నవ్వాడాయన.

"ఇవేళ నన్ను బాగా ఉడికిస్తున్నారు డాక్టర్!" అంది సునీత బుంగమూతి పెట్టి.

"లేదమ్మా! నిజంగా నీ అందచందాలు అద్దంలో చూసుకుంటూ నీకు తెలీకుండానే నువ్వు అటూ యిటూ చక్కగా నెక్ ఎక్సర్ సైజులు చేసావు. అదే ఫిజియో థెరపీ. దాంతో నీ నెప్పి ఎగిరిపోయింది!"

భార్యాభర్త లిద్దరూ ఒకరి ముఖాలింకొకరు చూసుకున్నారు.

"మరి మీ ఫీజు!" అని తెలిగ్గా నవ్వాడు శ్రీధర్.

"మా అమ్మాయికి చీరకట్టుకోవటం సరిగ్గా రాదు. తను కట్టుకున్నట్టు చక్కగా చీరకట్టు కోవటం మా అమ్మాయికి నేర్పమను చాలు!"

సునీత బుగ్గలు కెంపులెందుకయినాయో డాక్టరుకి తెలియదు.

తెల్సిన శ్రీధర్ "వీకెండ్స్‌లో మీ అమ్మాయిని మా యింటికి పంపండి డాక్టర్!" అని నవ్వి భార్య చెయ్యి పట్టుకొన్నాడు పదమంటున్నట్టు!

**-తటవర్తి రామచంద్రరావు**